## క్లుప్తంగా

### సంప్రోక్షణ.. ప్రత్యేక పూజలు



నందిగామ: పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయానికి చెందిన కోనేరు వద్ద చేసిన తవ్వకాల్లో బయటపడిన పురాతన శివాలయం లోని శివలింగానికి సోమవారం సంప్రోక్షణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బాలస్వామి, పవన్ వేకువజామునే శివలింగానికి సంప్రోక్షణ చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.

### వలంటీర్ల సేవలు ప్రశంసనీయం



గన్నవరం రూరల్: వలంటీర్ల సేవలు ప్రశంస నీయమని చిక్కవరం సర్పంచ్ అన్నే లక్ష్మణ రావు అన్నారు. స్థానిక సచివాలయం వద్ద సోమవారం గ్రామంలో సేవలందించి సేవామిత్ర అవార్డులు సాధించిన వలంటీర్లకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజే శారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందజే యడంలో చొరవ చూపిన వలంటీర్ల సేవలను కొనియాడారు. సచివాలయం కార్యదర్శి రాజేష్, వైఎస్సార్ సీపీ నాయకులు రేవూరి శివ రామకృష్ణ, అంగడాల సాంబశివరావు, జొన్న లగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రతిష్ఠా ఉత్సవాలు



గన్నవరం రూరల్: పురుషోత్తపట్నం పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి ఆలయ ప్రతిష్ఠా ఉత్సవాలు సోమవారం వైభవంగా జరిగాయి. ఉదయం బింబశుద్ధి, భూశుద్ధి, అష్టమృత్తికలు, సుగంధాలతో విశేష పూజలు జరిగాయి. సాయంత్రం సుగంధాలు, సముద్ర, నదీ జలా లతో స్నపనాలు చేయించారు. మూలమంత్ర హోమాలు నిర్వహించి బలిహరణ చేశారు. శివ కేశవ ఆలయ అభివృద్ధి కమిటీ భక్తుల ఏర్పా ట్లను పర్యవేక్షించింది.

### సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు



నందిగామ: అర్జీల రూపంలో అందిన సమ స్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుం టున్నట్లు ఆర్డీఓ రవీంద్రరావు తెలిపారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ పరిధిలో పలు సమస్యల పరిష్కారం కోరుతూ 9 అర్జీలు అందాయి. ఆర్డీఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకుని సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

### నేటి నుంచి బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవాలు



వత్సవాయి: గ్రామంలో నూతన బొడ్రాయి(నా భిశిల) ప్రతిష్ఠా మహోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభకానున్నాయి. గ్రామంలో ఎప్పుడో వేసిన బొడ్రాయి నేలమట్టం కంటే కిందగా ఉంది. దీంతో గ్రామస్తులు చందాలు వేసుకుని బొడ్రాయిని పునఃప్రతిష్ఠ చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో 6 నుంచి 8వ తేదీ వరకు ప్రతిష్ఠా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. 8వ తేదీ ఉదయం ఏడు గంటలకు బొ డ్రాయిని ప్రతిష్ఠించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

### మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

నందిగామ: రైతు కూలీ సంఘం ఉమ్మడి కృష్ణా జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సం ఘ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు పిలుపు నిచ్చారు. పట్టణంలోని రైతు కూలీ సంఘ కార్యాలయంలో సోమవారం మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8న విజయవా డలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో రైతు కూలీ సంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా మహాసభ జరుగుతుందన్నారు. కార్యక్రమం లో పలువురు రైతు కూలీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- 33 కేవీ విద్యుత్‌లైన్ల షిఫ్టింగ్
- రూ. 90.75 లక్షల నిధుల కేటాయింపు
- పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ పనులు ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

కంచికచర్ల(వీరులపాడు): ప్రజా సమస్యల పరిష్కా రమే వైఎస్సార్ సీపీ లక్ష్యమని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. కంచికచర్ల పట్టణంలో చేపట్టిన 33 కేవీ విద్యుత్ లైన్ షిఫ్టింగ్ పనులను సోమవారం ఆయన ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జగన్‌మోహనరావు మాట్లాడుతూ నందిగామలో 30 ఏళ్లుగా చేయలేని విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ పనులను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో నాలుగేళ్లలో చేసి చూపిం చామన్నారు. కంచికచర్లలోని వసంత కాలనీ, హను మాన్‌పేట, ఇందిరా కాలనీల్లో హైటెన్షన్ విద్యుత్ తీగలు ఇళ్లపై నుంచి చేతికందే ఎత్తులో వెళ్తుండటం తో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో పాలకులు, అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోలేదని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రాం త ప్రజలు సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చారని గుర్తు చేశారు. దీంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు సమ స్యను వివరించినట్లు పేర్కొన్నారు. విద్యుత్ లైన్ మార్చాలంటే ఆయా ప్రాంతాల్లోని నివాసితులు ఖర్చు భరించాల్సి ఉంటుందన్నారు. కానీ బడుగు, బలహీన వర్గాలు నివాసముంటున్నాయని చెప్పగా స్పందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యుత్ లైన్ షిఫ్టింగ్ పనులకు రూ. 90.75 లక్షలు కేటాయించారని చెప్పారు. నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఎమ్మెల్యే జగన్‌మోహనరావు కృతజ్ఞతలు తెలిపారు. సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సునీత, ఎంపీపీ మలక్ బషీర్, జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, ఎంపీటీసీ సభ్యులు నన్నపనేని నరసిం హారావు, వేమా రోజ, సొసైటీ చైర్మన్ కాలవ వెంక టేశ్వరరావు, విద్యుత్ శాఖ టెక్నికల్ డైరెక్టర్ జయభారతి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు

గడప గడపలో ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

జయంతి(వీరులపాడు): అవినీతికి ఆస్కారం లేకుం డా అర్హులకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నంది గామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన రావు చెప్పారు. మండలంలోని జయంతి గ్రామం లో సోమవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి వాటి అమలు తేదీలతో కూడిన క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. జగన్‌మోహ నరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు సాధ్యం కాని రీతిలో సంక్షేమ పథకాల ద్వారా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్లలో రూ. రెండు లక్షల కోట్లను నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశారని చెప్పారు. రాష్ట్రంలో 87 శాతం గృహాలకు సంక్షేమ పథకాల ద్వారా మంచి చేశారని తెలిపారు.

**పట్టణాలకు దీటుగా గ్రామాభివృద్ధి**

పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు జగన్‌మో హనరావు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృ ద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని గుర్తు చేశారు. చం ద్రబాబు ప్రతి ఒక్క హామీని విస్మరిస్తే ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం చెప్పిన వాటితో పాటు చెప్పనవి కూడా చేస్తున్నారని కొనియాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు మద్దతు పలికి ఆశీర్వదించాలని జగన్‌మోహనరావు కోరారు. కార్య క్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరే షన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, సర్పంచ్ మారపాక మహాలక్ష్మి, ఉప సర్పంచ్ ఇప్పల సుబ్బమ్మ, పీఏసీ ఎస్ చైర్మన్ జంగా కోటిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఇప్పల సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వివాహ రిజిస్ట్రేషన్ సచివాలయంలో చేసుకోవచ్చు

**మున్సిపల్ కమిషనర్ జయరాం**

నందిగామ: ప్రభుత్వం సచివాలయాల ద్వారా అందించే సేవలను ప్రజలు వినియోగించుకో వాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సచివాల యాల ద్వారా మొత్తం 560 సర్వీసులు అందు బాటులో ఉన్నాయన్నారు. తాజాగా వివాహ రిజి స్ట్రేషన్ కూడా సచివాలయాల్లో చేసుకోవచ్చని పేర్కొన్నారు. వివాహం జరిగిన 30 రోజుల్లో ఎటువంటి రుసుం లేకుండా ఉచితంగా ఆయా సచివాలయాల్లో వివాహ రిజిస్ట్రేషన్ చేసుకో వచ్చని తెలిపారు. 30 నుంచి 90 రోజుల లోపు వివాహ ధ్రువీకరణ రిజిస్ట్రేషన్‌కు రూ 100 చెల్లిం చి నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

### నిమ్మరసం పంపిణీ

నందిగామ: సత్య దివ్యాంగుల సేవా సమితి ఆధ్వ ర్యాన మెయిన్ బజార్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి బాటసారులకు చల్లటి తాగునీటితోపాటు మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. ఎండలు పెరగడం తో సోమవారం పలువురి దాతల సాయంతో 2 వేల మందికి నిమ్మరసం పంపిణీ చేశారు. సేవా సమితి నిర్వాహకుడు రామిరెడ్డి కోటి సూర్యం పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది.

### గ్రామదేవతకు ప్రత్యేక పూజలు

నందిగామ: అనాసాగరంలో సోమవారం గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని ముత్యాలమ్మకు జలాభిషేకం జరిగింది. మహి ళలు ప్రతి ఇంటి నుంచి తీసుకువచ్చిన జలాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు.

### వేసవి విజ్ఞాన శిబిరం

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని జిల్లా గ్రేడ్-1 శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఉత్సాహంగా కొనసాగుతోంది. పలువురు ఉపా ధ్యాయులు విద్యార్థులకు పలు అంశాలను బోధిస్తూ వాటికి సంబంధించిన విజ్ఞానంపై అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా సోమ వారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుడు సీహెచ్ కృష్ణమూర్తి పర్యావ రణం ఎలా ఇబ్బందికరంగా మారింది. దాన్ని ఎలా పరిరక్షించాలో విద్యార్థులకు వివరించారు. బీడీసీ మల్లిక పేపర్‌తో క్రాఫ్ట్ నేర్పించారు. గ్రంథా లయ సిబ్బంది రమేష్, సత్యావతి, వర్షిత, వాత్సల్య పాల్గొన్నారు.

### జీవ ఎరువులపై విద్యార్థులకు అవగాహన

లబ్బీపేట(విజయవాడతూర్పు): మానవాళి, పర్యావరణానికి హానిచేసే కృత్రిమ రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవ ఎరువుల వినియోగం పెరగాలని సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచంట సునీత అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫార్మసీ కళాశాల ఇకో క్లబ్, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యాన ఇంట్లో లభ్యమయ్యే బెల్లం, కూరగా యలు, పండ్ల వ్యర్థాలతో సహజ సిద్ధంగా మొక్కల ఎదుగుదలను పెంచే బయో ఎంజైమ్స్, జీవ ఎరువుల తయారీపై విద్యార్థులకు అవగా హన కలిగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ పర్యావరణానికి ముప్పు కలిగించే ప్లాస్టిక్, కృత్రిమ ఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ ఇలాంటి విధానాలు పాటించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో అందరూ భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఫార్మ కాగ్నసీ విభాగాధిపతి వి.కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయానికి తాళం!



అన్నవరంలో సోమవారం మధ్యాహ్న సమయంలో తాళం వేసి ఉన్న సచివాలయం

అన్నవరం(జగ్గయ్యపేట): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా గ్రామ సచివాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజ లకు సత్వర సేవలందించడానికి కృషి చేస్తోంది. కొందరు సిబ్బంది విధులకు రాకుండా ప్రభుత్వా నికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారు. గ్రామం లోని సచివాలయానికి సోమవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో తాళం వేసినట్లు 'సాక్షి'కి సమాచారం అందింది. అక్కడకు వెళ్లే సరికి వీఆర్‌ఏ రమేష్ తాళం తీస్తూ కనిపించాడు. మిగిలిన సిబ్బంది ఏరని అడగ్గా తాను స్పందన కార్యక్రమా నికి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లాలని తెలి పారు. దీంతో సచివాలయ కార్యదర్శి శాంతిని ఫోన్‌లో సంప్రదించగా తాను ఉదయం నుంచి గ్రామంలో డ్రైనేజీ పనులు పరిశీలించి భోజనానికి వెళ్లినట్లు చెప్పారు. మిగిలిన సిబ్బంది డిజిటల్, వెల్ఫేర్, ఇంజినీరింగ్, వ్యవసాయ అసిస్టెంట్లు, మహిళా పోలీస్, వీఆర్వో, సర్వేయర్, ఏఎన్ఎంలు కార్యాలయానికి ఎందుకు హాజరు కాలేదని అడగ్గా తనకు తెలియదని సమాధానమిచ్చారు. పం చాయతీ కార్యదర్శి శివాజీని వివరణ కోరగా స్పం దన కార్యక్రమానికి ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి నట్లు తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల సమ యంలో సిబ్బంది వచ్చి అటెండెన్స్‌లో సంతకం చెయ్యడం విశేషం.

**చార్జి మెమోలు ఇస్తాం: ఎంపీడీఓ**

సచివాలయానికి తాళం వేసిన విషయమై ఎం పీడీవో జయచంద్రను వివరణ కోరగా నలుగురు సిబ్బంది సెలవులో ఉండగా నలుగురు విధుల్లో ఉన్నారని అయితే సర్వేయర్‌కు వివాహం కావడం తో భోజనానికి వెళ్లి ఉంటారని తెలిపారు. అయినా తాళం వేయకూడదని విచారణ చేసి చార్జి మెమోలు ఇస్తామని చెప్పారు.

# కోనేరు ప్రక్షాళన

- ఆక్రమణల తొలగింపు ప్రారంభం
- బయటపడ్డ పురాతన శివాలయం



పట్టణంలోని రామలింగేశ్వరస్వామి ఆలయానికి చెందిన కోనేరు



కోనేరు ఒడ్డున శిథిలాల్లో బయటపడ్డ శివలింగం

నందిగామ: పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయానికి చెందిన కోనేరును ప్రక్షాళన చేయడానికి అధికారులు సిద్ధమయ్యారు. శని, ఆదివారాల్లో ఆక్రమణలు తొలగించారు. శనివారం శిథిలాల నుంచి ఓ పురాతన శివా లయం బయటపడింది. ఆ శివాలయంలో పాను మట్టంపై శివలింగం ఉంది.

**పంచలింగక్షేత్రం**

పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని పంచలింగ క్షేత్రంగా పిలుస్తారు. ఆలయంలో నాలుగు వైపులా నాలుగు ఉపాలయాలు ఉన్నాయి. స్వామివారి ఆలయానికి ఈశాన్య భాగంలో రామేశ్వర స్వామి, ఆగ్నేయంలో సోమేశ్వర స్వామి, నైరుతి మూల భీమేశ్వర స్వామి, వాయువ్య మూల చంద్రమౌళేశ్వర స్వామి ఆలయాలు ఉన్నాయి. అందుకే ఈ ఆలయానికి పంచలింగ క్షేత్రంగా పేరు వచ్చింది.

**కోనేరుకు ప్రత్యేక చరిత్ర**

వందల సంవత్సరాల నాడే నందిగామలో కోనేరు ఉన్నట్లు చరిత్ర చెబుతోంది. దాన్ని 280 సంవత్స రాల క్రితం రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు పునరుద్ధరించారని తెలుస్తోంది. ఆ తర్వాత ఏటా స్వామివారి కల్యాణ కార్యక్రమాల అనంతరం కోనేరులోని పుష్కరిణిలో తెప్పోత్సవం కనులపం డువగా జరిగేదని పలువురు బ్రాహ్మణులు చెబుతున్నారు. ఆ తర్వాత కోనేరుకు నిర్వహణ లేకపోవడంతో మురుగు, వ్యర్థాలతో దర్శనమి స్తోంది.

**కోనేరు చుట్టూ నాలుగు శివాలయాలు**

పట్టణంలోని కోనేరు చుట్టూ నాలుగు శివాల యాలు ఉండేవని పెద్దలు చెబుతున్నారు. ప్రస్తుతం దేవదాయ శాఖ అధికారులు ఆక్ర మణలు తొలగిస్తున్న సమయంలో ఆగ్నేయ దిక్కులోని సోమేశ్వర స్వామి ఆలయం బయటప డిందని ఆలయ అర్చకులు చెబుతున్నారు. ఇదే తరహాలో మరో మూడు శివాలయాలు భూగర్భం లో ఉండే ఉంటాయని పలువురు చెబుతున్నారు. ఇదిలా ఉండగా కోనేరులోని రాతి మండపం పూర్వ వైభవానికి జ్ఞాపకంగా దర్శనమిస్తోంది.

### పూర్వ వైభవం తీసుకువస్తాం



శివాలయానికి చెందిన కోనేరుకు ఎంతో ప్రత్యే కత ఉంది. శిథిలాలు తొలగిస్తున్న సమయం లో పురాతన శివా లయం బయటపడటం జరిగింది. ముందుగా కోనేరులో మురుగు నీటిని తొలగిస్తాం. ఆలయానికి పూర్వవైభవం తీసుకొస్తాం.

– సీతారామయ్య, ఆలయ ఇన్‌చార్జ్ ఈవో

### అంబేడ్కర్ విగ్రహం వద్ద శ్రమదానం



జగ్గయ్యపేట అర్బన్: పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని ఆనందసాయి ఆలయం సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఫ్రంట్ సభ్యులు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఫ్రంట్ సభ్యులు సిమ్మసర్తి మల్లి, పరంధా మయ్య తదితరులు అంబేడ్కర్ విగ్రహం చుట్టూ ఉన్న ప్రాంగణంలో కం పచెట్లు, పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఎండిపోయిన పూల మొక్కలకు నీరు పోసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# అందరి భాగస్వామ్యంతో పర్యావరణ పరిరక్షణ



పేటలో జరిగిన అవగాహన ర్యాలీలో మునిసిపల్ కమిషనర్, మునిసిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు



మొక్కలు నాటుతున్న విద్యార్థులు, రైతులు

జగ్గయ్యపేట అర్బన్: పర్యావరణ పరిరక్షణకు అం దరి భాగస్వామ్యం కావాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మునిసిపల్ చైర్మన్ రంగా పురం రాఘవేంద్ర పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక పురపాలక సంఘం ఆధ్వర్యాన పట్టణంలో పర్యావరణహిత జీవనశైలి అనే అంశంపై అవగా హన ర్యాలీ నిర్వహించారు. పాత మున్సిపల్ కూడలి నుంచి ప్రారంభమైన ర్యాలీలో మునిసిపల్ కమిషనర్ సీహెచ్ మల్లేశ్వరరావు, మునిసిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, షేక్ హఫీజున్నీసా ఫిరోజ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా, పోలీస్, గ్రీన్ టీం సభ్యులు, రెవెన్యూ, అంగన్‌వాడీ, వైద్య, ఆరోగ్య సిబ్బంది పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని నినాదాలు చేశారు. అనంతరం మున్సి పల్ కమిషనర్ వారితో ప్రతిజ్ఞ చేయించారు. పుర పాలక సంఘ అన్ని విభాగాల అధికారులు, సిబ్బం ది, అమరావతి కల్చరల్ ఆర్గనైజేషన్ గుడివాడ బృ ంద కళాకారులు వీరయ్య, రవితేజ, కాలుష్య నియంత్రణ మండలి తరఫున కళాజాత సిబ్బంది, పాల్గొన్నారు.

**పలువురికి మొక్కల పంపిణీ**

నందిగామ: ప్రపంచ పర్యావరణ దినోత్సవం పుర స్కరించుకొని పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వ ర్యాన పట్టణంలో సోమవారం పలువురికి మొక్కలు పంపిణీ చేశారు. మొక్కల పంపిణీ చేసి పట్టణంలోని పశువుల హాస్పిటల్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. సమితి అధ్యక్షుడు ఆర్.శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ ప్రదీప్ చంద్ర, పలువురు పట్టణవాసులు పాల్గొన్నారు.

గరికపాడు(జగ్గయ్యపేట): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కేవీకే కో ఆర్డి నేటర్ వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. గ్రామం లోని కేవీకేలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటితే భవిష్యత్ తరాలకు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ మోహన్, శాస్త్రవేత్తలు, రైతులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమానికి కృషి



ముస్లింలను సత్కరిస్తున్న కేడీసీసీబీ చైర్మన్ నాగేశ్వరరావు, మునిసిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్

జగ్గయ్యపేట అర్బన్: హజ్ యాత్రికుల కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చారిత్రక నిర్ణయం తీసుకున్నారని, ముస్లింల సంక్షేమానికి సీఎం జగ న్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. జగ్గ య్యపేట నియోజకవర్గం నుంచి హజ్ యాత్రకు వెళుతున్న ముస్లింలకు సోమవారం సన్మానం జరిగింది. స్థానిక తొర్రగుంటపాలెంలోని మదీనా మసీదులో వైఎస్సార్ సీపీ ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షుడు, మదీనా మసీదు ముతవల్లి షేక్ మొహిద్దీన్ ఆధ్వర్యంలో పేటతో పాటు నియోజక వర్గంలో పవిత్ర హజ్ యాత్రకు వెళ్తున్న 13 మం ది ముస్లింలను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాం త్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఫిరోజ్‌ఖాన్ తదితర నాయకులు సత్కరించారు. అనంతరం నాయ కులు మాట్లాడుతూ హజ్ యాత్రికులపై ఆర్థిక భారం పడకుండా ఒక్కొక్కరికి రూ.80 వేల ఆర్థిక సాయం అందజేస్తున్నారని తెలిపారు. ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షుడు మొహిద్దీన్ మాట్లా డుతూ మాట్లాడుతూ గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి హజ్‌యాత్రకు వెళ్లే విధంగా సీఎం జగ న్‌మోహన్‌రెడ్డి కృషి చేశారన్నారు. ఎమ్మెల్యే ఉద యభాను ముస్లింలకు అండగా ఉంటున్నార న్నారు. ఇప్పటికే కోదాడ రోడ్డులో షాదీఖానా నిర్మాణానికి స్థలం సేకరించి నిధులు మంజూరు చేయించారన్నారు. తొలుత మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆత్మీయ విందు ఏర్పాటుచే శారు. పెద్ద సంఖ్యలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం



గ్రామంలో స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్

వీరులపాడు: గ్రామంలో మౌలిక వసతుల కల్ప నకు అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు కేంద్ర స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్ కపిల్ చౌదరి పేర్కొన్నారు. కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి దత్తత గ్రామ మైన మండలంలోని పొన్నవరం గ్రామంలో సోమవారం కేంద్ర స్వచ్ఛ భారత్ మిషన్ బృంద సభ్యులు పర్యటించారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్‌లో గ్రామంలో అధిక సం ఖ్యలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారన్నారు. రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బృంద సభ్యులు డ్రైయినేజీ వ్యవస్థ, తడిపొడి చెత్త నుంచి ఎరువు తయారీ కేంద్రాన్ని, గ్రామంలో ఏర్పాటు చేసిన రక్షిత మంచి నీటి పథకాన్ని పరిశీలించారు. కార్య క్రమంలో సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ సాక్షి, సర్పంచ్ షోడగిరి రాజశ్రీ,, ఈవోపీఆర్డీ ఏసుబాబు, గ్రామ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేరింది



మాగల్లు గ్రామంలో గృహప్రవేశాల కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని

నందిగామ: పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ అన్నారు. మండలంలోని మాగల్లు గ్రామంలో నిర్మించిన జగనన్న కాలనీలో సోమవారం గృ హప్రవేశ కార్యక్రమాలు నిర్వహించారు. పలు ఇళ్లకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పేద లకు ఇళ్ల స్థలాలు ఇచ్చి వాటిలో గృహాలను నిర్మిస్తున్న ఘనత మన రాష్ట్రానికే దక్కుతుంద న్నారు.

మన పథకాలను పక్క రాష్ట్రాలు ఆదర్శంగా తీసు కొని అమలు చేయడం నిజంగా అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సన్నిధిలో సరస్వతి యాగం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): మూలా నక్షత్రం పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో సోమవారం సరస్వతి యాగాన్ని నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీ గణపతి మందిరం వద్ద యాగశాలలో స్థానా చార్య విష్ణుభట్ల శివప్రసాద్‌శర్మ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు, వేద పండితులచే యాగం చేశారు.

ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో భ్రమరాంబ, డిప్యూటీ ఈవో గురు ప్రసాద్ యాగంలో పాల్గొన్నారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులకు, విద్యార్థులకు చైర్మన్ రాంబాబు, ఈవో భ్రమరాంబ పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఈ ఎల్. రమ, సూపరింటెండెంట్ హేమదుర్గాం బ, వైదిక కమిటీ సభ్యులు శంకరశాండిల్య, యువి ఎస్ మురళీధర్ శాస్త్రి, పీవీ రఘునాథ శర్మ ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.